# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9th - HAPPY - ANNIVERSARY

9 సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 | సంచిక : 323 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | బుధవారం 31 జూలై 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## విద్యుత్ విచారణ కమిషన్ చైర్మన్ గా జస్టిస్ మదన్ భీమ్ రావు

జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో లోకూర్‌ను నియమించిన ప్రభుత్వం

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేసిన మదన్ బి లోకూర్

ఉమ్మడి ఏపీలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసిన లోకూర్



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో విద్యుత్ శాఖలో జరిగిన అవినీతి, అక్రమ ఒప్పందాలపై ఏర్పాటు చేసిన విద్యుత్ విచారణ కమిషన్ గా జస్టిస్ మదన్ భీంరావు లోకూర్ ను నియమించింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. కమిషన్ చైర్మన్ విషయంలో కేసీఆర్ దాఖలు చేసిన పిటీషన్ పై స్పందించిన సుప్రీంకోర్టు సూచనలు, సలహాలు చేసింది. ఈ క్రమంలోనే కమిషన్ కొత్త చైర్మన్ ను నియమిస్తున్నట్లు స్పష్టం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందులో భాగంగానే 2024, జూలై 30వ తేదీన విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్ గా జస్టిస్ మదన్ భీంరావు లోకూర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. గతంలో సుప్రీంకోర్టు జడ్జిగా.. ఉమ్మడి ఏపీలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు లోకూర్. ఇప్పటి విచారణ చేసిన నర్సింహారెడ్డి స్థానంలో.. ఇక నుంచి లోకూర్ విచారణ చేయనున్నారు. జస్టిస్ లోకూర్ 1977లో ఢిల్లీ

వివరాలు 2లో..

# వ్యవసాయం పండుగ..

## రాజకీయం కాదు రైతు ప్రయోజనాలే ముఖ్యం

- రాజకీయం కాదు రైతు ప్రయోజనాలే ముఖ్యం
- రుణమాఫీతో మా చిత్తశుద్ధిని నిరూపించుకున్నం
- 12224.98 కోట్లు రుణాలు మాఫీ చేసినం
- కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని రుజువు చేశాం
- నెహ్రూ నుంచి శాస్త్రి వరకు ఆహార, దేశభద్రతకే ప్రాధాన్యం ఇచ్చారు
- ఆగస్టు నెలలో రూ. 2లక్షల లోపు రుణాలన్నీ మాఫీ అవుతయ్
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టింది
- ఆ మిత్తి కింద ఇప్పటిదాకా 43 వేల కోట్లు కట్టినం
- అన్న పథకాలు అమలు చేస్తూనే రుణమాఫీ
- రెండో విడుత రుణమాఫీ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం పండుగని నిరూపిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడు ఎన్నికలు లేవని, తమకు రాజకీయ ప్రయోజ నాలు ముఖ్యమం కాదని, రైతుల ప్రయోజనాలే మా విధానమని సీఎం చెప్పారు. నెహ్రూ నుంచి శాస్త్రి వరకు ఆహార, దేశ భద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. అక్కడి నుంచే జై జవాన్.. జై కిసాన్ అనే నినాదం వచ్చిందని గుర్తు చేశారు. ఈ దేశంలో మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు 14 లక్షల కోట్ల రూపాయల బ్యాంకులకు

**ఇప్పటి వరకు మొత్తం: 17,75,235 మంది రైతులు**
**మాఫీ మొత్తం: 12,224.98 కోట్లు**
**మొదటి విడుత రైతు రుణమాఫీ:11,34,412 మంది రైతులు**
**మాఫీ మొత్తం: 6,034.96 కోట్లు**
**రెండో విడుత: 6,40,823 మంది రైతులు**
**రైతు రుణమాఫీ: 6,190.01 కోట్లు**

ఎగవేశాయని గుర్తు చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు ఆ పనిచేయరని అన్నారు. అప్పుల పాలైనా వ్యవసాయం వదలరని చెప్పారు. తెచ్చిన అప్పులు కట్టలేకపోతే తన పొలం దగ్గరికి పోయి పురుగుల మందు తాగి ఆత్మహత్యలు చే సుకుంటారని అన్నారు. వాళ్లకు అండగా నిలబడి ధైర్యం చెప్పడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. రైతులు ఆనందంగా ఉండాలని, సంక్షోభంలో కూరుకుపోవద్దని ఆ నాడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రైతు డిక్లరేషన్ ప్రకటించామని, దానిని తూచా తప్పకుండా అమలుచేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అది శిలాశాసనమవుతుందని అన్నారు. గత ప్రభుత్వం పదేండ్లు పాలించి రూ. లక్ష రుణమాఫీ చేయలేకపోయిందని అన్నారు. తమకు చిత్తశుద్ధి ఉన్నందునే సంకల్పాన్ని నెరవేర్చామని చెప్పారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఈ రాష్ట్రంలో రుణమాఫీ సాధ్యం కాదని చాలా మంది శాపనార్థాలు పెట్టారని గుర్తు చేశారు. మాటా తప్పుతామని చాలా మంది అన్నారని కానీ ఇదీ మా చిత్తశుద్ధి అని నిరూపించామని చెప్పారు. జులై 18 నాడు మొదటి విడతలో లక్ష లోపు రుణాలున్న వారి లోన్లు మాఫీ చేశామని,

వివరాలు 2లో..



## సభను చూస్తుంటే ఇంటర్ పిల్లలను చూసినట్లుగా ఉంది

- కాంగ్రెస్ ప్రభుత్వమని మీరనుకుంటున్నారు... కానీ నేను తెలంగాణ ప్రభుత్వం అనుకుంటున్నాను: బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి
- ఈ ప్రభుత్వంలో మనమంతా సభ్యులమే అన్న బీజేపీ ఎమ్మెల్యే
- పథకాలపై సోనియా, రాహుల్ గాంధీ ఫోటోలు పెట్టడం లేదు కదా అన్న ఎమ్మెల్యే
- సీఎం రేవంత్ రెడ్డి సహా మన మంత్రుల ఫోటోలు పెడుతున్నారని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇది కాంగ్రెస్ ప్రభుత్వమని మీరు అనుకుంటే... నేను నా ప్రభుత్వం... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుకుంటున్నానని బీజేపీ నేత, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడు తూ... ఈరోజు రుణమాఫీ చేశారని, ఏ పార్టీ అయినా మంచిని మంచిగా అంగీకరించా లన్నారు. రుణమాఫీని తాను స్వాగతిస్తున్నాన న్నారు.

వివరాలు 2లో..

## శ్రీశైలం డ్యాం 5గేట్లు ఎత్తివేత.. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు జలకళ



**హైదరాబాద్ పెన్ పవర్:** నాగార్జున సాగర్ కు జలకళ సంతరించుకుంది. ఎగువన శ్రీశైలం ప్రాజెక్టు ఐదు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంది. దీంతో సాగర్ డ్యాంకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.గార్జున సాగర్ కు లక్షా 55వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 517.20 అడుగులకు చేరింది. ర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.5050 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 144.2194 టీఎంసీలకు చేరింది. నాగార్జున సాగర్ డ్యాం నుంచి 6వేల 744 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు అధికారులు.

## 'యాంటీ లవ్ జీహాద్' బిల్లుకు యోగి సర్కార్ ఆమోదం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ యాంటీ లవ్ జీహాద్ బిల్లుకు ఆమోదం తెలిపింది. యూపీ మంత్రి సురేష్ కన్నా ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 'లవ్ జీహాద్' పేరుతో కుట్ర పన్ని బలవంతంగా మత మార్పిడికి యత్నిస్తే 20 ఏళ్ల జైలు శిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తామని



వివరాలు 2లో..

## మాది పక్షపాతి బడ్జెట్ కాదు... విపక్షాలవి అసత్య ఆరోపణలు..

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర బడ్జెట్ పై లోక్ సభలో అధికార ప్రతిపక్షాల మధ్య రచ్చ కొనసాగుతూనే ఉంది. కేంద్ర బడ్జెట్లో కేవలం ఏపీ, బీహార్ రాష్ట్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని ఎన్డీయేపై విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్



వివరాలు 2లో..

## ఇదిగో... తెలంగాణకు నిధులిచ్చాం!

లోక్ సభలో నిర్మలా సీతారామన్



- కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలకు పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కులు కేటాయించినట్లు వెల్లడి
- తెలంగాణ, మహారాష్ట్రలలో డబ్లింగ్ పనులకు నిధులు ఇచ్చామన్న కేంద్రమంత్రి
- ఏ రాష్ట్రానికీ ప్రత్యేకంగా ప్రయోజనం చేకూర్చలేదని స్పష్టీకరణ
- తమ నినాదం ఇండియా ఫస్ట్ అని వ్యాఖ్య

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ, తమిళనా డు, కేరళ సహా వివిధ రాష్ట్రాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని విపక్షాలు చేస్తున్న విమర్శలపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో స్పందిం చారు.

వివరాలు 2లో..

## నా మూడో దఫా పాలనలో భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనుంది



- సీఐఐ ఆధ్వర్యంలో బడ్జెట్ అనంతర సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీ
- భారత్ 8 శాతం వృద్ధి రేటుతో దూసుకెళుతోందని వెల్లడి
- మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే రోజు దగ్గర్లోనే ఉందని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్: కీలక నేతలకు బిగుస్తున్న ఉచ్చు..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నేతలకు ఉచ్చు బిగిసే అవకాశం కనిపిస్తోంది. వెస్ట్ జోన్ డీజీపీ విజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం.ఫోన్ ట్యాపింగ్ కేస్ లో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతుందని, ఈ కేసులో ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదని, విచారిస్తామని అన్నారు.ఈ కేసుతో సంబంధం ఉన్న రాజకీయ నేతల వ్యవహారంపైన సాక్ష్యాలను సేకరిస్తున్నామని అన్నారు.సాక్షాలు వచ్చిన తర్వాత ప్రజాప్రతినిధులను పిలిచి విచారిస్తామని, ఇప్పటికే దాఖలు చేసిన చార్జిషీటును కోర్టు పరిగణలోకి తీసుకుందని అన్నారు.కేసులో కీలక నిందితులు ఇద్దరు విదేశాల్లో ఉన్నారని, వాళ్ళని ఇండియాకు రప్పించే ప్రయత్నం కొనసాగుతున్నాయని అన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి షాక్... తిరిగి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే

గత ఎన్నికల్లో గద్వాల నుంచి గెలిచిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

ఇరవై రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే

ఈరోజు కేటీఆర్‌ను కలిసి బీఆర్ఎస్‌లో కొనసాగుతానని హామీ



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది! బీఆర్ఎస్ నుంచి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన ఓ ఎమ్మెల్యే తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల నుంచి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే ఇరవై రోజుల క్రితం ఆయన బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి అధికార పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.అయితే నెల రోజులు కూడా కాలేదు... ఆ ఎమ్మెల్యే తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం

వివరాలు 2లో..

# వ్యవసాయం పండుగ..

- మొదటి పేజి తరువాయి

లక్షన్నర లోపు బాకీ ఉన్న రైతుల రుణాలను మాఫీ చేశామని చెప్పారు.

**రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన కేసీఆర్**

గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, ఆయన చేసిన అప్పులకు వడ్డీ కింద ఇప్పటి వరకు 43 వేల కోట్ల వడ్డీ కట్టామని సీఎం చెప్పారు. దీంతో ప్రతి నెలా మొదటి తారీఖున జీతాలు, పించన్లు ఇస్తున్నామని అన్నారు. వీటితోపాటు రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ అమలు చేస్తున్నామని, ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు అనుమతి ఇవ్వడంతోపాటు అంగన్ వాడీల నుంచి ఆశవర్కర్ల వరకు జీతాలు సకాలంలో చెల్లిస్తున్నామని చెప్పారు. అప్పుల రాష్ట్రంలో ఇవన్నీ ఇస్తూనే 12,500 కోట్ల రూపాయల రుణమాఫీకి సర్దిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను, అధికారులను తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు చెప్పారు. ఆగస్టు నెల చరిత్రలో లిఖించదగినదని, ఆ నెలలో రైతుల రుణాలు పూర్తిగా తీరిపోతాయని చెప్పారు. 77 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో

ఏ రాష్ట్రం కూడా 31 వేల కోట్ల రుణాలను మాఫీ చేయలేదని, తాము మాత్రమే చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన మంత్రివర్గ సహచరులు, అధికారులకు సీఎం పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు .

# సంపాదకీయం

## గుడ్ న్యూస్.. దాల్చిన చెక్క, మిరియాల టీతో..
## మీ షుగర్ లెవెల్స్ దెబ్బకు దిగివస్తాయి

షుగర్ (డయాబెటిస్ ) బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. డయాబెటిస్ ఉన్నవారు షుగర్ లెవెల్స్ కంట్రోల్ లో ఉంచుకునేందుకు రకర కాల వైద్య విధానాలను ఉపయోగిస్తున్నారు. అయితే మన వంటింట్లో రోజువారీ వంటకాల్లో వాడేమసాల దినుసుల ద్వారా షుగర్ ను కంట్రోల్ లో ఉంచుకోవచ్చని ఆరోగ్య నిపుణులంటున్నారు. ప్రాచీన కాలం నుంచి అనేక సుగంధ ద్రవ్యాలను వంటకాలలో వాడుతున్నాం.. వాటిలో దాల్చిన చెక్క, మిరియాలు వంటి మసాలా దినుసులను ఆహారం రుచిని పెంచేందుకు ఉపయోగించినప్పటికీ అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

షుగర్ ఉన్న వారు దాల్చినచెక్క, మిరియాలు క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకుంటే షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేసుకోవచ్చంటున్నారు. మీ రోజువారీ టీలో దాల్చినచెక్క, మిరియాలు జోడించడంతో చక్కెరను కంట్రోల్ చేస్తుంది. దాల్చినచెక్క అనేది సిన్నమాల్డిహైడ్ సిన్నమిక్ యాసిడ్ వంటి బయోయాక్టివ్ సమ్మేళ నాలను కలిగి ఉండే తీపి మసాలా.

రక్తంలో చక్కెర స్థాయిలపై వాటి సంభావ్య ప్రభావాలను అధ్యయనం చేశారు. దాల్చినచెక్క ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగు పరుస్తుందని పరిశోధనలో తేలింది, కణాలు రక్తప్రవాహం నుండి గ్లూకోజ్‌ను బాగా గ్రహించేలా చేస్తాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను బాగా నియంత్రించడానికి దారితీస్తుంది. టీలో వీటిని కలిపిన్పుడు దాల్చినచెక్క ఒక రుచిని ఇస్తుంది. ఇది తరచుగా సహజ స్వీటెనర్ ప్రత్యామ్నాయంగా ఉపయోగించబడుతుంది.టీలో మిరియాలు జోడించడం వల్ల దాని రుచి పెరుగుతుంది. ఇది టీలోని ఇతర పదార్థాల నుంచి పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది. ఇది మొత్తం ఆరోగ్య ప్రయోజనాలను మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది.మంచి రుచి, ఆరోగ్య ప్రయోజనాల కోసం తాజా దాల్చిన చెక్కలను లేదా గ్రౌండ్ దాల్చిన చెక్క పొడి, మిరియాల పొడిని తీసుకోండి.తయారీ విధానం: ఒక గిన్నెలో అవసరమైన మొత్తంలో నీటిని తీసుకొని స్టవ్ మీద నీటిని మరిగించి అందులో చిటికెడు దాల్చిన చెక్క లేదా చిటికెడు దాల్చిన చెక్క పొడి , ఎండుమిర్చి వేయాలి. సుగంధ ద్రవ్యాలు వాటి రుచులను గ్రహించడానికి కొన్ని నిమిషాలు ఉడకనివ్వండి. నీరు ఆరిన తర్వాత వడకట్టి తాగాలి.. దాల్చినచెక్క , మిరియాలు మీ టీకి అదనపు రుచులను జోడిస్తుండగా, ఇది మధుమేహాన్ని కూడా నియంత్రించగలవు. ఈ సుగంధ ద్రవ్యాలు ఇన్సులిన్ సెన్సిటివిటీ , జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి.

# సభను చూస్తుంటే ఇంటర్ పిల్లలను చూసినట్లుగా ఉంది

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వంలో మనమంతా సభ్యులమేనని గుర్తుంచుకోవా లన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమని కొందరు అనుకుంటే తాను మాత్రం తెలంగాణ ప్రభుత్వంగా భావిస్తున్నానన్నారు.

ఈ ప్రభుత్వం మనందరిది... ప్రభుత్వం చేసే కార్యక్రమాలలో పార్టీలకతీతంగా మనం కూడా ఉండాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో రాహుల్ గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ ఫొటోలు పెడితే మనం పోకపోవచ్చునని... కానీ మన ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఫొటోలు ఉన్నాయన్నారు. కాబట్టి ఇది రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగానే భావిస్తున్నామన్నారు. మీరు కూడా (కాంగ్రెస్ ప్రభుత్వం) అలాగే ఆలోచించాలన్నారు.

**నిజాయతీగా గెలవాలనుకున్నా... అందుకే ఇన్నాళ్లు పట్టింది**

సభ నడిచేటప్పుడు సీనియర్లు తమలాంటి వారికి మార్గదర్శకంగా ఉండాలని కోరుకుంటున్నానని కాటిపల్లి అన్నారు. శాసనసభ వ్యవహారాల మంత్రిని తాను కోరేది ఒక్కటేనని... అన్నా, రేపటికి మనం మార్గదర్శకంగా ఉందామన్నారు. 'కొత్తగా వచ్చావు.. మారకపోతావా.. మేం చూడకపోతామా అని ఎవరైనా అనుకుంటారేమో... కానీ నేను మారే వ్యక్తిని కాదు' అన్నారు. తాను రాజకీయాలకు కొత్త కాదని, గతంలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా కూడా పని చేశానని తెలిపారు. కానీ నిజాయతీగా గెలవాలనే కారణంతో తాను సభకు రావడానికి ఇన్నాళ్లు పట్టిందన్నారు. వంకర తోవలో గెలవాలనుకుంటే తాను ఎప్పుడో (సభకు) వచ్చేవాడినన్నారు. అయినా సభ్యులు ఇక్కడకు వచ్చాక మారుతున్నారా? అర్థం కావడం లేదన్నారు. ప్రజలతో మాట్లాడినప్పుడు సీరియస్ నెస్ కనిపిస్తుందని, కానీ ఇక్కడకు వచ్చే సరికి సీరియస్‌నెస్ ఉండదా? అన్నది అర్థం కావడం లేదన్నారు.

**సభను చూస్తుంటే ఇంటర్ పిల్లలను చూసినట్లుగా ఉంది**

అసెంబ్లీ ఎప్పుడూ మర్యాదపూర్వకంగా నడవాలన్నారు. ఓ సభ్యుడు మాట్లాడినప్పుడు 119 మంది సభ్యులు వినాలన్నారు. మనం మాట్లాడింది 119 మంది ఎమ్మెల్యేల ద్వారా తెలంగాణ ప్రజలకు చేరుతుందన్నారు. కానీ 10 గంటలకు అసెంబ్లీ ప్రారంభమైతే 12 గంటలకు టీ బ్రేక్ ఇస్తారని, కానీ నిత్యం సభకు వచ్చేవాళ్లు వస్తుంటారు... పోయేవాళ్లు పోతుంటారని, చూస్తుంటే కాలేజీలో ఇంటర్ పిల్లలను చూసినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. టీచర్ అటు చూసేసరికి ఒకరు వెనుక డోర్ నుంచి వెనక్కి జారుకుంటున్నట్లుగా సభలో కనిపిస్తోందన్నారు.

తాను ఎవరినీ అవమానించడం లేదని... చట్టసభలు అంటే తనకు గౌరవం ఉందన్నారు. ఇదే చట్టసభల్లో అందరం చాలా గౌరవంగా ఉండాలన్నారు. కక్షలు, ద్వేషంతో ఉండాలని తాను కోరుకోవడం లేదన్నారు. కానీ మంచిని మంచిగా... చెడును చెడుగా చెప్పాలన్నారు. తిట్టుకోవడం ఎంత సేపు... బయట నేను వేసినంత సెటైర్లు ఎవరూ వేయరు.. కానీ సభలో అలా చేయనన్నారు. తాను ఇప్పటి వరకు సభ గురించి తప్పుగా మాట్లాడలేదన్నారు.

## విద్యుత్ విచారణ కమిషన్ చైర్మన్ గా
# జస్టిస్ మదన్ భీమ్ రావు

- మొదటి పేజి తరువాయి

యూనివర్సిటీ నుంచి ఎల్.ఎల్.బి. డిగ్రీ పొందారు. ఆయన సుప్రీంకోర్టు, ఢిల్లీ హైకోర్టుల్లో న్యాయవాదిగా పనిచేశారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ, రెవెన్యూ, సేవల చట్టాల్లో ఆయనకు అపారమైన అనుభవం ఉంది. 1998 జూలై 14న ఆయన అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులయ్యారు. 1999 ఫిబ్రవరి 19న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తి అయ్యారు. అదే ఏడాది జూలై 5న ఢిల్లీ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2010 ఫిబ్రవరి 13 నుంచి మే 21 వరకూ ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించారు. జస్టిస్ లోకూర్ 2012 జూన్ 4న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# మాది పక్షపాతి బడ్జెట్ కాదు...
# విపక్షాలవి అసత్య ఆరోపణలు..

- మొదటి పేజి తరువాయి

విపక్షాల ఆరోపణలను తిప్పికొట్టారు.ఏ రాష్ట్రానికి ప్రత్యేకంగా ప్రయోజనం చేకూర్చలేదని క్లారిటీ ఇచ్చారు.

విపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. 2009-10 బడ్జెట్‌లో 26 రాష్ట్రాల ప్రస్తావనే లేదని గుర్తు చేశారు. 2010-11 బడ్జెట్‌లో 19 రాష్ట్రాలను విస్మరించారని.. మరి దానికేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. 2009-10లో కూడా బీహార్‌కు అధికంగా నిధులు కేటాయించారని.. రెండు రాష్ట్రాలపై ఆరోపణలు చేస్తున్న విపక్షాలు దీనికేం సమాధానం చెబుతాయని ప్రశ్నించారు నిర్మల సీతారామన్.

**యూపీఏ ప్రభుత్వ**

హయాంలో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలను విస్మరించారని, అప్పుడు గుర్తుకు రాని వివక్ష.. ఇప్పుడెందుకు గుర్తొస్తోందని అన్నారు. ఒక సామాన్య ఛాయ్ వాలా దేశాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తోంటే విపక్షాలకు నచ్చటంలేదని కౌంటర్ ఇచ్చారు నిర్మల సీతారామన్.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి షాక్...
# తిరిగి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే

- మొదటి పేజి తరువాయి

ఆయన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. తాను పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు.

ఇప్పటి వరకు పదిమంది వరకు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికొంతమంది తమ పార్టీలోకి వస్తారని అధికార పార్టీ చెబుతోంది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే తిరిగి ప్రతిపక్ష పార్టీలోకి వెళ్లడం గమనార్హం. ఇది బీఆర్ఎస్ పార్టీలో కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. కేటీఆర్‌ను గద్వాల ఎమ్మెల్యే కలిసిన సమయంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జగదీశ్ రెడ్డి, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు. కృష్ణమోహన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో సమీప కాంగ్రెస్ అభ్యర్థి సరితా తిరుపతయ్యపై 7 వేల పైచిలుకు మెజార్టీతో గెలిచారు.

**బీఆర్ఎస్ ట్వీట్**

'ఇప్పుడు రాస్కోండి.. బీఆర్ఎస్ దెబ్బకు కాంగ్రెస్ అబ్బా అని. తిరిగి సొంత గూటికి చేరుకున్న గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని కలిసి పార్టీలో కొనసాగుతా అని తెలిపిన ఎమ్మెల్యే' అంటూ బీఆర్ఎస్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది.

# 'యాంటీ లవ్ జీహాద్' బిల్లుకు యోగి సర్కార్ ఆమోదం

- మొదటి పేజి తరువాయి

యోగి సర్కార్ స్పష్టం చేసింది. ఇప్పటివరకూ 'లవ్ జీహాద్'కు పాల్పడితే రూ.50 వేల జరిమానాతో పాటు పదేళ్ల జైలు శిక్ష ఉండేది. కానీ.. ఇకపై మరింత కఠినంగా వ్యవహరించాలని యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ నిర్ణయించారు. అందుకే.. యాంటీ లవ్ జీహాద్ బిల్లులో శిక్షా కాలం పెంచుతూ సవరణలు చేసి అసెంబ్లీలో ఆమోదింపజేసుకున్నారు.

'లవ్ జీహాద్'కు పాల్పడినట్లు ఇన్నాళ్లూ నేరుగా బాధితులు గానీ, బాధిత కుటుంబం గానీ ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకునేవారు. ఇప్పుడు ఈ నిబంధనలో కూడా సవరణ చేశారు. బలవంతపు మత మార్పిడులపై ఇకపై ఎవరైనా ఫిర్యాదు చేసేలా చట్టంలో మార్పులు చేశారు. పోలీసులకు లిఖితపూర్వకంగా కన్వర్షన్లపై ఫిర్యాదు చేయవచ్చు. 'లవ్ జీహాద్' కేసులను నాన్ బెయిలబుల్ కేసులుగా పరిగణించాలని యూపీ ప్రభుత్వం నిర్ణయించింది. యాంటీ లవ్ జీహాద్ బిల్లుకు సంబంధించిన ఆర్డినెన్స్ నవంబర్ 2020న విడుదల చేశారు. ఇప్పుడు అసెంబ్లీ ఆమోదంతో యాంటీ లవ్ జీహాద్ చట్టం 2021 తక్షణమే ఉత్తరప్రదేశ్?లో అమల్లోకి రానుంది.

హిందూ యువతులను ప్రేమ ముసుగులో వివాహం చేసుకుని ముస్లిం మతంలోకి మార్చే కుట్ర భారత్?లో జరుగుతోందని బీజేపీ కొన్నేళ్ల నుంచి ఆరోపిస్తోంది. 'లవ్ జీహాద్'లో భాగంగా ఇలా ఎంతోమంది హిందూ యువతులను బలవంతపు మత మార్పిడులకు పాల్పడి ముస్లిం మతంలోకి మార్చేశారని.. ఇకపై సహించేది లేదని యోగి సర్కార్ కుండబద్ధలు కొట్టి మరీ చెబుతోంది. 'లవ్ జీహాద్'కు పాల్పడితే కఠిన శిక్షలు అమలు చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగానే యాంటీ లవ్ జీహాద్ బిల్లుకు తాజాగా యూపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

# నా మూడో దఫా పాలనలో భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనుంది

**పెన్ పవర్ డెస్క్:**ఎన్డీయే 3.0 ప్రభుత్వ పాలనలో భారత్ ప్రపంచ శక్తిగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటుందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నా మూడో దఫా పాలనలో భారత్ ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ధీమా వ్యక్తం చేశారు. సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) ఆధ్వర్యంలో నిర్వహించిన బడ్జెట్ అనంతర సదస్సులో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భారత్ 8 శాతం వృద్ధి రేటుతో పైపైకి దూసుకెళుతోందని, మన దేశం మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే రోజు ఇంకెంతో దూరం లేదని అన్నారు. కరోనా సంక్షోభ సమయంలో అభివృద్ధి గురించి మాట్లాడుకునేవాళ్లమని, భారత్ త్వరలోనే అభివృద్ధి బాటలో పరుగులు తీస్తుందని తాను ఆనాడు చెప్పినట్టు ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు దేశంలో అదే జరుగుతోందని వివరించారు. కరోనా మహమ్మారితో యుద్ధం అనంతరం కూడా భారత్ ను ఉన్నత ఎత్తులకు తీసుకెళ్లామని చెప్పారు. "ప్రపంచ వృద్ధిలో మన దేశ వాటా 16 శాతం. ప్రస్తుతం మూల ధన వ్యయం 11.11 లక్షల కోట్లుగా ఉంది. గత పదేళ్లలో మూల ధన వ్యయం ఐదు రెట్లు పెరిగింది. పదేళ్ల కాలంలో దేశ బడ్జెట్ ను మూడింతలు చేశాం. నూతన ఆవిష్కరణలతో కొత్త ఒరవడి సృష్టించేందుకు భారత్ పరుగులు తీస్తోంది" అని మోదీ వివరించారు.

# తెల్లవారుజాము వరకు అసెంబ్లీ... శ్రీధర్ బాబుకు కేటీఆర్ కీలక సూచన

**వచ్చే సెషన్‌ను 20 రోజుల పాటు నిర్వహించాలని సూచన**

**సుదీర్ఘ ప్రసంగాలు చేయవద్దన్న ప్రతిపాదనను అంగీకరిస్తున్నామని వెల్లడి**

**తమ నుంచి సహకారం ఉంటుందని కేటీఆర్ హామీ**

నిన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ సుదీర్ఘంగా సాగిన నేపథ్యంలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుకు మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కీలక సూచన చేశారు. సమావేశాలకు తాము సహకరిస్తామని, వచ్చే సెషన్‌ను 20 రోజుల పాటు నిర్వహించాలని సూచించారు. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైన అనంతరం సభాపతి ప్రసాద్ కుమార్ అనుమతితో ఈ సూచన చేశారు.ఒకేరోజు 19 పద్దులపై చర్చ జరిపి అప్రూవ్ చేసుకోవాలనే ఉద్దేశంతో సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సభను మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు నడిపారని తెలిపారు. సుదీర్ఘ ప్రసంగాలు చేయొద్దన్న శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రతిపాదనను అంగీకరిస్తున్నామన్నారు. కానీ ఈ సభలో 57 మంది కొత్త సభ్యులు ఉన్నారని.. వారూ మాట్లాడాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు. ఇలా రోజుకు 19 పద్దులపై చర్చ పెట్టకుండా... రోజుకు 2 లేదా 3 పద్దులపై చర్చ పెట్టాలని కోరుతున్నామన్నారు.

ఈ సమావేశాలు అయిపోయాయని... కానీ వచ్చే అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాల్లో రోజుకు 19 పద్దులు పెట్టకుండా, 2 లేదా 3 పద్దులపై సావధానంగా చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రులు కూడా సుదీర్ఘ వివరణ ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. వచ్చే సెషన్‌ను అవసరమైతే 20 రోజులు పెట్టాలన్నారు. తమ వైపు నుంచి తప్పకుండా సహకారం ఉంటుందన్నారు.

# ఇదిగో... తెలంగాణకు నిధులిచ్చాం!

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ సహా ఏ రాష్ట్రానికి ఏం ఇచ్చామో వివరించారు. దక్షిణాది రాష్ట్రాలకు కేటాయింపులు జరపలేదనడాన్ని ఖండించారు.

**కేటాయింపులు జరిపాం**

కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలకు పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కులు కేటాయించామని వెల్లడించారు. గ్రీన్ ఫీల్డ్ పార్కులకు రూ.500 కోట్లు కేటాయించామని, బ్రౌన్ ఫీల్డ్ పార్కులకు రూ.200 కోట్లు కేటాయించామన్నారు. బెంగాల్, ఝార?ండ్, బీహార్ రాష్ట్రాలకు మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులు ఇచ్చినట్లు చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర రైల్వే డబ్లింగ్ పనులకు నిధులు కేటాయించామన్నారు. ఏపీ, తెలంగాణలో మోటుమర్రి-విష్ణుపురం సెక్షన్లలో రైల్వే డబ్లింగ్ పనులకు, మడికేర్, మేడ్చల్, మహబూబ్ నగర్, డోన్ మార్గంలో డబ్లింగ్ పనులకు, భద్రాచలం, డోర్నకల్ సెక్షన్లలో రైల్వే పనులకు మొత్తం రూ.12,334 కోట్ల నిధులు ఇచ్చామన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో రూ.1900 కోట్లతో బ్క్ డ్రగ్ పార్కులు ప్రకటించినట్లు చెప్పారు. కేరళ, బెంగాల్ తదితర రాష్ట్రాలకు కూడా నిధులు కేటాయించామన్నారు. తాము ఏ రాష్ట్రానికి ప్రత్యేకంగా ప్రయోజనం చేకూర్చలేదని పేర్కొన్నారు. తమ నినాదం ఇండియా ఫస్ట్ అన్నారు. కమ్యూనిస్ట్ రాష్ట్రం కేరళకు కూడా నిధులు ఇచ్చామన్నారు.

ఎన్డీయేకు వరుసగా మూడోసారి అధికారం ఇచ్చినందుకు ప్రజలకు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. మోదీపై ప్రజలు మూడోసారి విశ్వాసం ఉంచారన్నారు. స్థిరత్వం, ప్రజాశ్రేయస్సు విధానాలను తీసుకున్నామన్నారు. వికసిత్ భారత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ధ్యేయమన్నారు. భారత్ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికస్ స్ఫూర్తితో బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు.

**యూపీఏ ఆ రాష్ట్రాలను విస్మరించింది**

2009-10 బడ్జెట్‌లో బీహార్, యూపీకి నాటి యూపీఏ ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయించిందని

గుర్తు చేశారు. ఇప్పుడు బీహార్, ఏపీపై ఆరోపణలు చేస్తున్నవారు దీనికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. 2009-10 బడ్జెట్‌లో 26 రాష్ట్రాల ప్రస్తావన నాటి బడ్జెట్‌లో లేదని విమర్శించారు. 2010-11 బడ్జెట్‌లో 11 రాష్ట్రాలను, 2011-12లో 15 రాష్ట్రాలను, 2012-13లో 16 రాష్ట్రాలను, 2013-14లో 10 రాష్ట్రాలను విస్మరించారన్నారు. నాడు విస్మరించిన వారే ఈరోజు తమను విమర్శించడం విడ్డూరమన్నారు. బడ్జెట్ కేటాయింపులపై కేంద్రమంత్రులు రాష్ట్రాల ప్రజలకు వివరిస్తున్నారన్నారు.

# దారుణం: ఈ ఇద్దరు ఐటీ ఉద్యోగులను చెత్త బండి చంపేసింది..




**హైదరాబాద్ పెన్ పవర్:** బెంగళూరులో విషాద ఘటన జరిగింది. ఇద్దరు సాఫ్ట్?వేర్ ఉద్యోగులు హార్లీడేవిడ్?సన్ బైక్?పై వెళుతుండగా బెంగళూరు నగర మున్సిపాలిటీ చెత్త ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్?పై వెళుతున్న ప్రశాంత్ (25), శిల్ప (27) తీవ్ర గాయాల పాలై ప్రాణాలు కోల్పోయారు. ప్రశాంత్ స్వస్థలం బెంగళూరులోని బనస్వాడి కాగా, శిల్ప స్వస్థలం ఏపీలోని హిందూపురం కావడం గమనార్హం. ఈ ఇద్దరూ టీసీఎస్ సంస్థలో సాఫ్ట్?వేర్ ఉద్యోగం చేస్తున్నారు. శిల్ప వైట్‌ఫీల్డ్‌లోని ఒక పీజీ హాస్టల్‌లో ఉండేది. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగింది. బెంగళూరు మేజిస్టిక్ బస్టాండ్ నుంచి కేఆర్ సర్కిల్ వైపు ప్రశాంత్, శిల్ప బైక్‌పై వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బైక్‌పై వెళుతుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన బీబీఎంపీ చెత్త బండి వీరి బైక్?ను ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో ప్రశాంత్, శిల్ప స్పాట్?లోనే చనిపోయారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇద్దరూ హెల్మెట్ ధరించే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన మున్సిపాలిటీ ట్రక్కు డ్రైవర్ ఘటన జరగిన తర్వాత భయంతో పారిపోయాడు. పోలీసులు అతనిని అరెస్ట్ చేశారు. ఆ బీబీఎంపీ చెత్త బండి డ్రైవర్?ను శివశంకర్?గా పోలీసులు గుర్తించారు. తాగి చెత్త బండి నడిపి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మద్యం మత్తులోనే ట్రక్కు వేగంగా నడిపి ప్రమాదానికి కారణమై ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

ఈ ఘటనపై కర్నాటక హెూం మంత్రి జీ పరమేశ్వర, బృహత్ బెంగళూరు మహానగర పాలికె (%దీదీవీూ%) స్పందించింది. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ బాధితుల కుటుంబానికి ఆర్థిక సాయం ప్రకటించనున్నట్లు తెలిపింది. ఈ ప్రమాదం గురించి తెలిసిన బెంగళూరు నగర యువత మాత్రం చెత్త బండి డ్రైవర్ల ర్యాష్ డ్రైవింగ్?పై మండిపడుతున్నారు. బెంగళూరు నగరంలో చెత్త ట్రక్కు డ్రైవర్లలో కొందరు ర్యాష్?గా డ్రైవ్ చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారని గత రెండేళ్లలో జరిగిన ఘటనలు గుర్తుచేసుకుంటున్నారు.

ఏప్రిల్ 2023లో జయనగర్ మెట్రో స్టేషన్ సమీపంలో జయలింగ అనే వ్యక్తిని చెత్త ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ఘటనలో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. 2022 మేలో అతి వేగంగా వచ్చిన బీబీఎంపీ చెత్త ట్రక్కు ఢీ కొట్టడంతో దేవన్న అనే ఫుడ్ డెలివరీ బాయ్ చనిపోయాడు. ఈ ఘటనల తర్వాత చెత్త ట్రక్కులపై బీబీఎంపీ ఐడెంటిఫికేషన్?ను తొలగించి బెంగళూరు నగరపాలక సంస్థ విమర్శల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసింది. బెంగళూరు నగరవాసుల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో చెత్త ట్రక్కులకు గంటకు 35 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్?ను నిర్దేశించారు.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనలను ఫిలిం చాంబర్, నిర్మాతల మండలి ముందుకు తీసుకెళ్లాలి: చిరంజీవి



**హైదరాబాద్ పెన్ పవర్:** నంది అవార్డుల తరహాలో సినీ రంగానికి గద్దర్ అవార్డులు ఇస్తామని తాము చేసిన ప్రతిపాదన పట్ల చిత్ర పరిశ్రమ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం విచారకరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం తెలిసిందే. దీనిపై టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చొరవ తీసుకుని సినిమా అవార్డులను పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అని పేర్కొన్నారు. ప్రజా కళాకారుడు గద్దర్ పేరు మీద సినీ పరిశ్రమలోని ప్రతిభావంతులకు ప్రతి ఏటా గద్దర్ అవార్డులు ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన తర్వాత... ఆ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేలా తెలుగు చిత్ర పరిశ్రమ తరఫున ఫిలిం చాంబర్, నిర్మాతల మండలి బాధ్యత తీసుకోవాలని చిరంజీవి కోరారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.


## ఇది హిస్టరీ షాట్... మను బాకర్ కు మరో పతకంపై సీఎం చంద్రబాబు స్పందన

**పారిస్ ఒలింపిక్స్ లో 10 మీటర్ల పిస్టల్ మిక్స్ డ్ టీమ్ ఈవెంట్ లో భారత్ కు కాంస్యం**

**ఫైనల్స్ లో రాణించిన మను బాకర్, సరబ్ జోత్ సింగ్ జోడీ**

**ఇప్పటికే 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్యం సాధించిన మను**

**124 ఏళ్ల తర్వాత ఒకే ఒలింపిక్స్ లో రెండు పతకాలు సాధించిన అథ్లెట్ గా రికార్డ్**



**హైదరాబాద్ పెన్ పవర్:** హర్యానా అమ్మాయి మను బాకర్ పారిస్ ఒలింపిక్స్ లో మరో కాంస్యం చేజిక్కించుకోవడం తెలిసిందే. ఇటీవలే 10 మీటర్ల మహిళల ఎయిర్ పిస్టల్ ఈవెంట్ లో కాంస్యం సాధించిన మను బాకర్... నేడు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్ డ్ టీమ్ ఈవెంట్ లో సరబ్ జోత్ సింగ్ తో కలిసి మరో కాంస్యం కైవసం చేసుకుంది. తద్వారా 124 ఏళ్ల తర్వాత ఒకే ఒలింపిక్స్ లో రెండు పతకాలు సాధించిన భారత మహిళా క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. మను బాకర్ సాధించిన ఘనతపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఆమె సంధించిన షాట్ చారిత్రాత్మకం అని అభినందించారు. 124 ఏళ్ల తర్వాత ఓ భారత క్రీడాకారిణి ఒకే ఒలింపిక్స్ లో రెండు పతకాలు సాధించడం అపురూపం అని కొనియాడారు. ఈ సందర్భంగా మను బాకర్ కు, సరబ్ జోత్ సింగ్ కు హృదయపూర్వకంగా అభినందనలు తెలుపుతున్నానని చంద్రబాబు వెల్లడించారు. భారత షూటర్ల ప్రదర్శన పట్ల గర్విస్తున్నామని తెలిపారు.

## సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే

**ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన న్యాయ విద్యార్థి**

**విద్యార్థి చికిత్సకు సాయం కోరిన పుతుంబాక భారతి**

**వెంటనే స్పందించి రూ.10 లక్షల సాయం అందించిన చంద్రబాబు**



**హైదరాబాద్ పెన్ పవర్:** పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పుతుంబాక భారతి నేడు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఇటీవల న్యాయ విద్యార్థి కె.సాయి ఫణీంద్ర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అతని చికిత్సకు సాయం చేయాలని కోరగా, సీఎం చంద్రబాబు వెంటనే స్పందించి రూ.10 లక్షల సాయం అందించారు. ఈ నేపథ్యంలో, పుతుంబాక భారతి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మానవతా దృక్పథం చూపించారంటూ కొనియాడారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లను కలిసిన అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా కాన్సులేట్ జనరల్ (హైదరాబాద్) జెన్నిఫర్ లార్సన్ నేడు అమరావతి విచ్చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ లతో ఆమె భేటీ అయ్యారు. జెన్నిఫర్ లార్సన్ తో సమావేశం సందర్భంగా... అమెరికా అభివృద్ధిలో తెలుగు ప్రజల పాత్ర, సులభతరమైన వీసా విధానం, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల గురించి ఈ సమావేశంలో చర్చించినట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు. జెన్నిఫర్ లార్సన్ తో భేటీపై నారా లోకేశ్ స్పందిస్తూ... అమెరికా కాన్సులేట్ జనరల్ తో సమావేశం సంతోషం కలిగించిందని తెలిపారు. భారతీయ అమెరికన్లలో తెలుగు ప్రజలు 14 శాతం మంది ఉన్నారని, వారు భారత్-అమెరికా మధ్య సంబంధాలను బలోపేతం చేశారన్న దాంట్లో తనకు ఎలాంటి సందేహం లేదని పేర్కొన్నారు. వారు తెలుగు సంస్కృతి, సంప్రదాయాల సొగసును అమెరికా గడ్డపై సుసంపన్నం చేశారని, మన వైవిధ్యాన్ని, వారసత్వాన్ని ఘనంగా చాటుతున్నారని లోకేశ్ వివరించారు. ఈ బంధాన్ని మరింత విస్తరింపజేయడంలో ఏపీ మరింత కీలకపాత్ర పోషిస్తుందని భావిస్తున్నామని తెలిపారు. అటు, ఏపీ పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా అమెరికా కాన్సులేట్ జనరల్ (హైదరాబాద్) జెన్నిఫర్ లార్సన్ తో సమావేశంపై ట్వీట్ చేశారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై ఆలోచనలు కలబోసుకున్నామని నాదెండ్ల వెల్లడించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో పునర్ నిర్మాణం దిశగా సాగుతున్న ఏపీ అభివృద్ధికి ఉపయోగపడే వ్యాపార అవకాశాలపైనా చర్చించామని తెలిపారు.

## వయనాడ్ విషాదం... కాపాడాలంటూ శిథిలాల కింది నుంచి బాధితుల ఫోన్!

**వయనాడ్ కొండచరియలు విరిగిన ఘటనలో 50కి పెరిగిన మృతులు**

**తమను కాపాడాలంటూ శిథిలాల కింది నుంచి ఆత్మీయులకు ఫోన్**

**వందలాదిమందిని కాపాడిన ఆర్మీ**



**హైదరాబాద్ పెన్ పవర్:** కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిన ఘటనలో మృతుల సంఖ్య 50కి పెరిగింది. ఇందులో చిన్నారులు, మహిళలు ఉన్నారు. పదుల సంఖ్యలో ప్రజలు శిథిలాల కింద చిక్కుకున్నారు. శిథిలాల కింది నుంచే వారు తమ ఆత్మీయులకు ఫోన్ చేసి తమను కాపాడాలంటూ విలపించిన ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఈ ఫోన్ సంభాషణలు మీడియాలో వస్తున్నాయి.తాను ఇంట్లో ఉండగా ఘటన జరిగిందని, శిథిలాల్లో చిక్కుకుపోయానని, తనను కాపాడాలని చురల్మల ప్రాంతంలో ఓ మహిళ ఫోన్ చేసి వేడుకుంటున్నట్లుగా ఆడియో వైరల్ అయింది. ఎవరైనా వచ్చి సాయం చేయమని ఆమె ఏడుస్తూ వేడుకున్నారు. కొండచరియలు విరిగిన సమయంలో ఆ ప్రాంతమంతా కంపించిందని, దీంతో ఎక్కడకు వెళ్లాలో అర్థం కాలేదని స్థానికులు చెబుతున్నారు. ముండై ప్రాంతంలో ప్రజలు బురదలో కూరుకుపోయారు. తాము బురదలో చిక్కుకుపోయామని ఓ బాధితుడు తమకు ఫోన్ చేసినట్లు ఓ వ్యక్తి తెలిపారు. వీడియో కాల్ చేసి కూడా పలువురు కాపాడమని అర్థిస్తున్నట్లుగా చెబుతున్నారు.కాగా, వయనాడ్‌లో రంగంలోకి దిగిన ఆర్మీ వందలాది మందిని కాపాడింది. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. వయనాడ్ ఘటన బాధితులకు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబాలకు ప్రధాని నరేంద్ర మోదీ రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు.

## అంతకంతకు పెరుగుతున్న వాయనాడ్ మృతుల సంఖ్య... ఎడతెరిపిలేని వర్షంతో సహాయక చర్యలకు ఆటంకం

### కేరళలో ప్రకృతి బీభత్సం

### వర్షాలు, వరదలకు తోడు విరిగిపడుతున్న కొండచరియలు

### వాయనాడ్ లో ఇప్పటివరకు 93 మంది మృతి

### ఇంకా శిథిలాల కింద అనేకమంది!



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రకృతి అందాలకు నెలవైన కేరళను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. వాయనాడ్ లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. ఇప్పటివరకు 93 మంది మరణించినట్టు గుర్తించామని కేరళ రెవెన్యూ శాఖ వెల్లడించింది. ఇంకా 98 మంది ఆచూకీ తెలియరాలేదని పేర్కొంది. 116 మంది గాయపడగా, వారికి ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నట్టు తెలిపింది. కాగా, వాయనాడ్ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా వర్షం పడుతోంది. దాంతో సహాయ చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ, కేరళ పోలీసులు చేపట్టిన సహాయక చర్యల్లో డ్రోన్లు, పోలీసు జాగిలాల సేవలను కూడా ఉపయోగించుకుంటున్నారు. గత అర్ధరాత్రి వాయనాడ్ ప్రాంతంలోని ముండకై వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దాంతో అధికారులు ఆ ప్రాంతంలోని ప్రజలను చురల్ మల వద్ద ఓ స్కూలు వద్దకు తరలించారు. అయితే తెల్లవారుజామున అక్కడ కూడా కొండచరియలు విరిగిపడడంతో స్కూలులో ఆశ్రయం పొందుతున్నవారు గల్లంతయ్యారు. స్కూలు, పరిసరాల్లోని ఇళ్లు, దుకాణాలు కొట్టుకుపోయాయి. బురదతో కూడిన వరద ప్రవాహంలో చిక్కుకుని అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికీ అనేకమంది శిథిలాల కింద సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ మధ్యాహ్నం కూడా ముండకై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడినట్టు తెలుస్తోంది.

## విడాకుల కోసం మహిళ దరఖాస్తు.. కర్ణాటక హైకోర్టు ఆగ్రహం



**హైదరాబాద్ పెన్ పవర్:** భర్త నుంచి విడాకులు కోరుతూ కోర్టుకెక్కిన మహిళ పిటిషన్‌ను చూసిన న్యాయమూర్తి తొలుత ఆశ్చర్యపోయారు. ఆపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకకు చెందిన 32 ఏళ్ల మహిళ భర్త నుంచి విడాకులు ఇప్పించాలంటూ హైకోర్టును ఆశ్రయించింది.విచారణ సందర్భంగా ఆమె భర్త వినిపించిన వాదనలు విని న్యాయమూర్తి ఆశ్చర్యపోయారు. తాను ఆమెకు ఏడో భర్తనని, శ్రీమంతులను చూసి పెళ్లి చేసుకోవడం, ఆపై ఏదో ఒక సాకు చెప్పి విడాకులు తీసుకోవడం చేస్తోందని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె మోసం బయటపడింది.గత ఆరేళ్లలో ఆమె ఆరుగురిని పెళ్లాడింది. ఆరు నెలల తర్వాత అత్తింటి వారిపైనా, భర్తపైనా గృహహింస కేసులు పెట్టేది. రాజీ కోసం పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసేది. దీంతో వారు గత్యంతరం లేక అడిగినంత ఇచ్చి బతుకు జీవుడా అని తప్పుకునేవారు. ఇలా ఇప్పటికే ఆరుగురికి విడాకులిచ్చింది. తాజాగా, ఏడో భర్తపైనా కోర్టుకెక్కగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి మహిళపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ భర్తతోనూ ఎక్కువ రోజులు కలిసి ఉండకపోవడమంటే అందులో మీ తప్పే కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేసు తదుపరి విచారణను ఆగస్టు 21కి వాయిదా వేశారు.

## రేవంత్ రెడ్డి, చంద్రబాబులపై బక్క జడ్సన్ సంచలన ఆరోపణలు



**హైదరాబాద్ పెన్ పవర్:** అసలు తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను ప్రారంభించిందే నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ ఆరోపించారు. అసలు ఈ విషయాన్ని బీఆర్ఎస్ వారు కూడా చెప్పలేకపోతున్నారన్నారు. పదేళ్ల క్రితం రేవంత్ రెడ్డి, చంద్రబాబు కలిసి నాటి టీఆర్ఎస్ (నేటి బీఆర్ఎస్) ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేశారన్నారు. అదే ఓటుకు నోటు కేసు అని గుర్తు చేశారు.2014లో టీడీపీకి ఇరవై మందికి పైగా ఎమ్మెల్యేలు ఉన్నారని, ఆ సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి ప్రయత్నించిందే టీడీపీ అన్నారు. ఆ తర్వాత కేసీఆర్ కళ్లు తెరిచి టీడీపీ ఎమ్మెల్యేలను లాక్కున్నారన్నారు. అందుకే తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలును ప్రారంభించింది టీడీపీయే అన్నారు. దీనిని ఈ రోజు వరకు ఎవరూ చెప్పడం లేదన్నారు.అప్పుడు బీఆర్ఎస్ గెలిచింది 63 సీట్లు మాత్రమేనని.. టీడీపీ ఏ సమయంలో అయినా తన ప్రభుత్వాన్ని కూలగొడుతుందనే భయంతో టీడీపీ వారిని చేర్చుకున్నారని తెలిపారు. ఇక, 2018లో కేసీఆర్ తన పార్టీలో ఎమ్మెల్యేలను చేర్చుకునే సమయంలో భట్టివిక్రమార్క సహా ఎవరూ మాట్లాడలేదని విమర్శించారు. తాను మాత్రమే ప్రశ్నించానన్నారు. తనను నాటి ప్రభుత్వం హౌస్ అరెస్ట్ కూడా చేసిందన్నారు.

**బ్లాక్ మెయిల్ చేయడానికి....**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిందని, ఇప్పుడు తాము తీసుకుంటే తప్పేమిటని కాంగ్రెస్ ప్రశ్నిస్తోందని మండిపడ్డారు. కానీ అంతర్గత అజెండా వేరుగా ఉందన్నారు. బీఆర్ఎస్ నుంచి ఇప్పటికే 9 మంది ఎమ్మెల్యేలు చేరారని, మరో 10 మందిని చేర్చుకుంటారని జోస్యం చెప్పారు. రేపు అధిష్ఠానం ముఖ్యమంత్రిని మార్చే పరిస్థితి ఏర్పడినప్పుడు... ఆయన బ్లాక్ మెయిల్ చేస్తారని రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు.సీఎంను మారిస్తే తన వైపు ఉన్న ఎమ్మెల్యేలను తీసుకువెళ్లి బీజేపీతో లేదా మరో పార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటానని కాంగ్రెస్ పెద్దలను బ్లాక్ మెయిల్ చేస్తారన్నారు. అయితే ఇక్కడ ఇంకో విషయం కూడా ఉందని... కాంగ్రెస్‌లో చేరే ఎమ్మెల్యేలు సంపాదన కోసం మాత్రమే చేరుతున్నారని అన్నారు. కాబట్టి వారు కూడా రేవంత్ రెడ్డి వైపు ఉండరని... ఎవరు సీఎం అయితే వారి వైపు ఉంటారన్నారు.

# డుప్లెసిస్, మ్యాక్స్ వెల్‌కు నిరాశ..
# RCB రిటైన్ చేసుకునే ముగ్గురు వీరే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ మెగా ఆక్షన్ 2025 కు ముందు అన్ని జట్లు తమ ప్లేయర్లను రిటైన్ చేసుకునే పనిలో ఉంది. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ముగ్గురు ప్లేయర్లను రిటైన్ చేసుకునే ఆలోచనలో ఉందట. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో పాటు రజత్ పటిదార్ బెంగళూరు జట్టుతోనే ఉంటారట. ఇక మూడో ప్లేయర్ గా ఇంగ్లాండ్ స్పిన్ ఆల్ ఆల్ రౌండర్ విల్ జాక్స్ కు అవకాశం దక్కనుందని సమాచారం. సూపర్ ఫామ్ లో ఉన్నప్పటికీ కెప్టెన్ డుప్లెసిస్ కు ఈ సారి నిరాశ తప్పేలా కనిపించడం లేదు. అతని కెప్టెన్సీలో ఆర్సీబీ అద్భుత విజయాలు సాధించినా టైటిల్ గెలవడంతో విఫలమైంది. ఆస్ట్రేలియా విధ్వంసకర ఆటగాడు గ్లెన్ మ్యాక్స్ వెల్ దారులు దాదాపుగా మూసుకుపోయినట్టే. తాజాగా మ్యాక్సీ ఆర్సీబీను అన్ ఫాలో చేసిన సంగతి తెలిసిందే. వెటరన్ ప్లేయర్ దినేష్ కార్తీక్ 2024 సీజన్ తర్వాత ఐపీఎల్ కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసందే. స్టార్ బౌలర్ సిరాజ్ సైతం ఈ సారి మెగా ఆక్షన్ లోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2023 మినీ యాక్షన్ లో రూ.11 కోట్ల రూపాయలకు దక్కించుకున్న అల్జారీ జోసెఫ్ తో పాటు ట్రేడింగ్ ద్వారా రూ. 17 కోట్లకు దక్కించుకున్న ఆసీస్ ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్ వేలంలోకి రానున్నారు. వీరిద్దరూ నాణ్యమైన ప్లేయర్లే అయినా.. అంత భారీ మొత్తంలో చెల్లించడానికి ఆర్సీబీ సిద్ధంగా లేనట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు 17 సీజన్ లు జరిగినా బెంగళూరు జట్టుకు ఒక్క టైటిల్ నెగ్గలేకపోయింది. 2024 ఐపీఎల్ సీజన్ లో ప్లే ఆఫ్ కు అర్హత సాధించిన ఆర్సీబీ జట్టు ఎలిమినేటర్ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడిపోయింది.

# ఐర్లాండ్‌ను చిత్తుచేసిన భారత్..
# గ్రూప్-బిలో అగ్రస్థానం



**హైదరాబాద్ పెన్ పవర్:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత హాకీ టీమ్ అదరగొడుతోంది. న్యూజిలాండ్‌పై విజయంతో టోర్నీని ప్రారంభించిన భారత్.. మంగళవారం(జులై 30) ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లను బురిడీ కొట్టిస్తూ 2 గోల్స్ సాధించారు. తద్వారా 2–0 తేడాతో విజయం సాధించి గ్రూప్–బి నుంచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచారు. అంతకుముందు భారత్.. తమ తొలి మ్యాచ్?లో న్యూజిలాండ్‌పై 3–2 విజయం సాధించారు. అనంతరం అర్జెంటీనాతో జరిగిన తమ రెండో మ్యాచ్‌ను 1–1తో డ్రాగా ముగించారు.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో స్మృతి హవా..

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20 బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో భారత మహిళా బ్యాటర్ స్మృతి మంధాన టాప్–4లోకి దూసుకొచ్చింది. 743 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్ మూనీ(769 పాయింట్లు) అగ్రస్థానంలో ఉండగా.. అదే దేశానికి చెందిన తహ్లియా మెక్‌గ్రాత్(762 పాయింట్లు) రెండో స్థానంలో, వెస్టిండీస్ బ్యాటర్ హేలీ మాథ్యూస్(746 పాయింట్లు) మూడో స్థానంలో కొనసాగుతున్నారు.



ఇటీవల ముగిసిన మహిళల ఆసియా కప్‌లో మంధాన అద్భుతంగా రాణించింది. శ్రీలంకతో జరిగిన ఫైనల్లో స్మృతి హాఫ్ సెంచరీతో అలరించింది. టోర్నీ మొత్తం ఐదు ఇన్నింగ్స్‌లలో 57.67 సగటు, 137.3 స్ట్రైక్ రేట్‌తో 173 పరుగులు చేసింది. తద్వారా ఒక స్తానం మెరుగు పరుచుకొని నాలుగో స్థానానికి ఎగబాకింది. మరోవైపు, వన్డే ర్యాంకింగ్స్‌లోనూ మంధాన నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

### రేణుకా సింగ్

ఇక టీ20 బౌలర్ ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ మూడో స్థానాన్ని నిలుపుకోగా.. రేణుకా సింగ్(722 పాయింట్లు) నాలుగు స్థానాలు ఎగబాకి ఐదో స్థానానికి చేరుకుంది. ఈ జాబితాలో ఇంగ్లీష్ స్పిన్నర్ సోఫీ ఎక్లెస్టోన్(772 పాయింట్లు) అగ్రస్థానంలో ఉంది.

# చిట్టి గౌనులో సుహానా హొయలు

**హైదరాబాద్ పెన్ పవర్:** జోయా అక్తర్ 'ది ఆర్చీస్' నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగుకి రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఇందులో నటించిన నటవారసులు సుహానాఖాన్– ఖుషీ కపూర్–అగస్త్య నందా తదితరులు ప్రమోషన్స్ అదరగొడుతున్నారు. ఇప్పటికే సుహానా ఖాన్ వరుస ఫోటోషూట్లు అంతర్జాలాన్ని హీటెక్కిస్తున్నాయి. ఖాన్ డాటర్ ఇంటర్వ్యూల్లో ఎంతో తెలివిగా మాట్లాడుతోంది. ఆలియా భట్ లాంటి ఇమేజ్ ఉన్న స్టార్ ని పొగిడేసి మీడియా అటెన్షన్ ని తనవైపునకు తిప్పేసుకుంది. రకరకాల కారణాలతో ది ఆర్చీస్ కి ప్రమోషన్ తగ్గకుండా చేయడంలో సుహానా పెద్ద సక్సెసైంది.

ఇంతలోనే ఇప్పుడు సుహానా కొత్త ఫోటోషూట్ హాట్ టాపిక్ గా మారింది. డార్క్ నేవీ బ్లూ మిడ్డీలో సుహానా అమాంతం హీట్ పెంచేసింది. చిట్టి గౌనులో సుహానా థై సొగసుల ఎలివేషన్ యువతరంలో చర్చగా మారింది. ది ఆర్చీస్ లో తన పాత్ర ప్రవర్తనకు తగ్గట్టుగానే, విభిన్నమైన టీనేజ్ టెంప్టేషన్ దుస్తులను ఫోటోషూట్ల కోసం సుహానా ఎంపిక చేసుకుంటోంది. గ్లామర్ ఎలివేషన్ కి ఆస్కారం ఉన్న అల్ట్రా మోడ్రన్ ఔట్ ఫిట్ లోను సుహానా ఎంతో సౌకర్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే తండ్రికి తగ్గ తనయగా గ్లామ్ అండ్ గ్లిజ్ ప్రపంచంలో నెమ్మదిగా ఎలా దూసుకెళ్లాలో నేర్చేసుకుంటోంది. ప్రస్తుతం సుహానా మిడీ లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. జోయా అక్తర్ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న సుహానా ఖాన్, వేదంగ్ రైనా, ఖుషీ కపూర్, అగస్త్య నందా, డాట్, యువరాజ్ మెండా, మిహిర్ అహుజా ఇటీవల ప్రమోషన్స్ కోసం ఎటువంటి అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఈ యువతరం నటీనటులు సోషల్ మీడియాల్లో ఎంతో యాక్టివ్ గా ప్రమోషన్స్ సాగిస్తున్నారు. టీవీ చానెళ్ల లైవ్ లు, న్యూస్ పేపర్ల ఇంటర్వ్యూలకు అనుకూలంగా ఉన్నారు. ఇక ది ఆర్చీస్ తోనే సుహానా ఖాన్, వేదాంత్ గాయకులుగా అరంగేట్రం చేయడం చర్చనీయాంశంగా మారింది.


### అతడితో ప్రేమలో పడిందా?

ది ఆర్చీస్ నెట్ ఫ్లిక్స్ సిరీస్ లో నటిస్తున్న క్రమంలో కోస్టార్ అగస్త్య నందాతో ఖాన్ డాటర్ సుహానా ఖాన్ ఎంతో సన్నిహితంగా మెలగడం రకరకాల చర్చలకు తావిచ్చింది. అగస్త్య–సుహానా జంట ప్రేమించుకుంటున్నారని ఇద్దరూ ఒకరిని విడికి ఒకరు ఉండలేకపోతున్నారని, ఈ ఇద్దరి ప్రేమాయణం ఇంట్లో కూడా తెలుసు, కాబట్టి వారికి కూడా ఇష్టమేనని కూడా ప్రచారం సాగింది. అయితే ఈ జంట ఇతర జంటల్లానే తమ ప్రేమాయణాన్ని అంగీకరించలేదు. అలాగని తిరస్కరంచనూ లేదు.

## రుహీ సింగ్ యొక్క ఆశ్చర్యపరిచే క్లిక్‌లు







## అక్షర గౌడ ప్రెట్టీ లుక్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com